నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

గురువారం 04, ఏప్రిల్ 2024 | పేజీలు: 04




## నల్లగొండ జిల్లాలో ఘోరం!

- బాధ్యత లేని అధికారులు..
- రాజకీయం తప్ప ప్రజల ప్రాణాలు లెక్కలేని ప్రభుత్వం

వివరాలు 02లో..

# మోదీకి రైతుల కంటే కార్పోరేట్ల మీదే ప్రేమ..

- కాంగ్రెస్ కార్యకర్తలు కష్ట పని చేయాలి
- రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి మంత్రి సీతక్క

## మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్‌ను గెలిపించండి..



**వరంగల్ (నేటి ఫోకస్ న్యూస్)ఏప్రిల్ 03:**

పదేండ్లు అధికారంలో ఉన్నప్పటికీ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో బిజెపి, బీఆర్ఎస్ నిర్లక్ష్యం చేసిందని రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క విమర్శించారు. ములుగు, వెంకటాపూర్ మండలాల కార్యకర్తల సమావేశానికి బుధవారం మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు రైతుల మీద ప్రేమ ఒలకబోస్తున్నారని మండిపడ్డారు. వేలకోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన మేడిగడ్డ కుంగిపోతే పట్టించుకోకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ పార్టీ రైతుల సంక్షేమాన్ని మరిచి కార్పొరేట్ సంస్థల కోసం పనిచేస్తున్నదని మంత్రి సీతక్క అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు రైతులకు రుణ మాఫీ చేసి పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిందన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రకటించిన పథకాలు ప్రజలకు అందుతున్నది శూన్యమన్నారు. ఎన్నికల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రజలకు దగ్గరగా ఉండి పని చేయాలని సూచించారు. దేశం కోసం ప్రాణాలను పణంగా పెట్టిన కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీని ప్రధానిగా చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ అంటే సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించే పార్టీ అని, గతంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, భూ పంపిణీ, ఉపాదిహామీ, మిగతా 2లో..

# గ్రామాల్లో తాగునీటికి ఇబ్బందులు రావొద్దు

- అవసరమైతే పంట పొలాల్లో బోర్లను లీజుకు తీసుకోండి
- పాఠశాలలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి..
- అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఎప్పటికప్పుడు పరిశీలించాలి
- జూన్ 10లోగా మరమ్మతులు పూర్తి చేయాలి..
- మిషన్ భగీరథ నీళ్లు పొదుపుగా వాడుకోవాలి..
- సంబంధిత అధికారులతో కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ సమీక్ష



**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ ఏప్రిల్ 3:**

వేసవికాలం దృష్టిలో పెట్టుకొని జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా మంచి నీటి సమస్య ఉత్పన్నం కాకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు ప్రణాళికలు సిద్ధం చేస్తూ గ్రామ గ్రామాన తాగునీరు ప్రతి ఒక్కరికి అందే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ ఆదేశించారు. తాగు నీటి సమస్య, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, అధిక ఉష్ణోగ్రతలపై బుధవారం అచ్చంపేట ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో అదన కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలలో తాగు నీటి సమస్య తలెత్తకుండా మిగతా 2లో..



# మోదీకి రైతులకంటే కార్పొరేట్ల మీద ప్రేమ

(మొదటిపేజీ తరువాయి..)

తదితర అనేక ఫలాలను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని చెప్పారు. గ్రామాలు, మండలాలు, బూతుల వారీగా కార్యకర్తలంతా కలిసి సమీక్ష చేసుకోవాల న్నారు. ఏండ్ల నుంచి ఎన్నో ఒడుదొడు కులను ఓర్చుకొని పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత ఉంటుం దని తెలిపారు. ప్రజలతో మంచి సంబంధాలు కలిగి ఉన్న ఇతర పార్టీల వారిని స్థానిక కార్యకర్తల సూచన మేరకే పార్టీలో చేర్చుకుంటామన్నారు. కొత్త, పాత అనే విభేదాలను పక్కన పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పోరిక సాయి శంకర్,తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా బ్లాక్, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాలొగొన్నారు.

# నల్లగొండ జిల్లాలో ఘోరం!

**నల్లగొండ, (నేటి ఫోకస్‌న్యూస్) -ఏప్రిల్ 03:**

నందికొండ మున్సిపాలిటీ ఒకటవ వార్డు పరిధిలో విజయ విహార్ పక్కన ఉన్న వాటర్ ట్యాంక్‌లో కోతుల కళేబరా లు. కోతులు చనిపోయిన నీళ్లను ప్రజలు తాగడానికి సరఫరా చేశారు. అవే నీటిని గత కొన్ని రోజులుగా సరఫరా చేస్తున్న యన్.యస్.పి అధికారులు.. అవే నీటిని తాగుతున్న ప్రజలు. వాటర్ ట్యాంకు పై రేకులు ఉన్న మూత తెరిచి ఉండడంతో లోపలికి వెళ్ళిన కోతులు బయటికి రాలేక అందులోనే మృతి చెందినట్లు సమాచారం, 30 నుండి 40 వరకు కోతుల మృతదేహా లు నీటిలో తేలుతున్నాయి.



# ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ఈవీఎంల తొలి విడత ర్యాండమైజేషన్..

**మహబూబాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)ఏప్రిల్ 03:**

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లాలోని రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత ఎన్నికల అధికారుల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం)ల మొదటి విడత ర్యాండమైజేషన్, ఎన్నికల సంఘం సూచనల మేరకు పూర్తి ఆన్లైన్ విధానం ద్వారా కేటాయించినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఈ కేటాయింపుల ద్వారా (689) బ్యాలెట్ యూనిట్స్, (689) కంట్రోల్ యూనిట్స్, (760) వీవీ ప్యాట్స్ ర్యాండమైజేషన్, ద్వారా సిగ్మెంట్ల వారిగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం) గోడౌన్ నుండి అందరి సమక్షంలో సంబంధిత స్ట్రాంగ్ రూములకు పంపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీ ప్రతినిధులు ఎన్.సురేష్ నాయుడు, కాంగ్రెస్, మార్నేని వెంకన్న బిఆర్ఎస్, సిపిఎం సాదుల శ్రీనివాస్, బిజెపి కొమ్మల్ రెడ్డి, టిడిపి రమణ, ఆర్డీఓలు నరసింహారావు అలివేలు,ఎలక్షన్ సూపరింటెంట్ పవన్ కుమార్, డి.ఎస్.పి తిరుపతిరావు, సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# తాగునీటికి ఇబ్బందులు రావొద్దు

(మొదటిపేజీ తరువాయి..)

ప్రతి ఇంటికి సరిపడా తాగు నీటిని అందించేందుకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవడంతో పాటు సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాల్సిందిగా కలెక్టర్ సూచించారు. మండల, గ్రామ స్థాయిలో ప్రత్యేక అధికారులు, పంచాయతీ సెక్రటరీ లకు పర్యవేక్షణ చేయాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే సూక్ష్మ ప్రణాళిక రూపొందించి గ్రామం వారీగా సమీక్షించి, చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో మిషన్ భగీరథ నీళ్ళు సరిపడా ఉన్నాయని, అయినప్పటికీనీ వాటిని సరైన ప్రణాళిక ప్రకారం సరఫరా చేసేవిధంగా అధికారులు ఎప్పటికప్పుడు నీళ్ల వృధా పోకుండా చూడవలసిన బాధ్యత ఉందని అధికారులకు ఆదేశించారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రత్యామ్నాయంగా అన్ని చేతి పంపుల మరమ్మతు పనులు చేయించడమే కాకుండా అవసరమైతే వ్యవసాయ బోర్లను లీజుకు తీసుకొని తాగునీరు ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ సూచించారు.

మండల, గ్రామ స్థాయి ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ సమస్యలు తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయా గ్రామాలలో ఉన్న పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, రిపేర్లు, నిర్వహణను పరిశీలించి ఇంజనీరింగ్ అధికారుల ద్వారా పనుల అంచనాలు సిద్ధం చేసి జూన్ 10లోగా మరమ్మతులు పూర్తి అయ్యే విధంగా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల స్థాయి సమావేశం నిర్వహించి పాఠశాలల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు తీసుకోవాల్సిన చర్యలపై పూర్తిస్థాయిలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలే పాఠశాల నిర్వహణను పర్యవేక్షిస్తాయన్నారు. ఆయా కమిటీలు రూ.25 వేల వ్యయం వరకు సివిల్ పనులు చేయవచ్చని, రూ.లక్ష వరకు చేసే పనులకు ఎంపీడీవో, లక్ష దాటిన పనులకు తాను అనుమతి ఇవ్వాల్సి ఉంటుందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ముఖ్యంగా పాఠశాలలో కిటికీలు, తలుపులు, ఎలక్ట్రిసిటీ స్విచ్ బోర్డులు, ఫ్యాన్లు, మరుగుదొడ్ల తాత్కాలిక మరమ్మతులు కమిటీ ద్వారా కొనసాగుతాయని తెలిపారు. అలాగే పాఠశాల నిర్మాణంపై అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎప్పటికప్పుడు సమీ క్షిస్తుందన్నారు. ఈ ఏడాది జూన్ 10వ. తేదీ లోపు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వేసవికాలం కావడం వల్ల అధిక ఉష్ణోగ్రతలపై ప్రజలను జాగ్రత్తలు వహించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఉదయం పూట ఉష్ణోగ్రతలు పెరిగినందున వడదెబ్బ ప్రభావానికి గురి కాకుండా ప్రజలకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ప్రతిరోజు 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని, ప్రజలు వడదెబ్బకు గురి అయితే ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, మిషన్ భగీరథ ఈఈలు శ్రీధర్ రావు, సుధాకర్ సింగ్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డి, ఎంపీడీవోలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ స్పెషలాఫీసర్లు తో పాటు తదితరులు పాల్గొన్నారు.





# ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల తనిఖీ..

- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 03:**

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ బుధవారం మరిపెడ మండల కేంద్రంలోని సెయింట్ అగస్టీన్, హైస్కూల్, మహబూబాబాద్ పట్టణంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లలో, పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, (ఈవీఎం)లు భద్రపరిచే, ఈవీఎంల పంపిణీ కేంద్రాల స్ట్రాంగ్ రూమ్ లను అదనపు కలెక్టర్, ఉప ఎన్నికల అధికా రి డేవిడ్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్ల మెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో మరి పెడ, మహబూబాబాద్ లలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, ఈవీఎంల పంపిణీ కేంద్రా లు (స్ట్రాంగ్ రూమ్) లు ఏర్పాటు చేయడం జరిగిందని, నిత్యం అత్యంత బందోబస్తు మధ్య,సీసీ కెమెరాల నిఘాలు ఈ పంపిణీ కేంద్రాలు నిర్వహించడం జరుగుతుందన్నా రు. ఎన్నికలకు ఒక రోజు ముందు ఈవీఎం లు స్ట్రాంగ్ రూముల నుండి పంపిణీ కార్య క్రమం భారత్ ఎన్నికల సంఘం సూచనల మేరకు పంపిణీ చేయడం జరుగుతుందన్నా రు. స్ట్రాంగ్ రూమ్, పంపిణీ కేంద్రాల వద్ద సిబ్బందికి ఏలాంటి ఇబ్బంది లేకుండా త్రాగునీరు, క్యూలైన్లు, తదితర ఏర్పాట్లు చేయుటకు సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామని అన్నారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట తొర్రూర్, మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు నరసింహా రావు, అలివేలు, సంబంధిత రెవెన్యూ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# దొడ్డి కొమరయ్య జయంతి నిర్వహించిన బి.సి సంఘం నాయకులు



**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) ఏప్రిల్ 03 :** మిర్యాలగూడ పట్టణంలో అమరవీరుల స్థూపం దగ్గర బి.సి సమాజ్ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నివాళులర్పిస్తూ మిర్యాలగూడ బి.సి సమాజ్ నియోజకవర్గ కన్వీనర్ మల్లికంటి వెంకటయ్య, డివిజన్ యాదవ్ సంగం కార్యదర్శి చేగొండి మురళి యాదవ్ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా వారికి నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.సి సంఘ జే.ఏ.సి కో కన్వీనర్ దాసరాజు జయరాజు, కుమ్మరి కుంట సుధాకర్, చారి, జ్వాలా సురేష్ యాదవ్, నాయుడు, గంగరాజు, అంజి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇటీవల లొంగిపోయిన మాజీ నక్సలైట్ చాంద్ బి అలియాస్ జ్యోతక్క తొర్రూర్ జెడ్పిటిసి మంగళపెల్లి శ్రీనివాస్ మాట మాంతి






**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)ఏప్రిల్ 03:** మండల పరిధిలోని హరిపిరాల గ్రామానికి చెందిన చాంద్ బి అలియాస్ జ్యోతక్క (63) సుమారు 35 సంవత్సరాల క్రితం అప్పటి పీపుల్స్ వార్, ఇప్పటి మావోయిస్టు ఉద్యమంలో పనిచేసి ఇటీవల కాలంలో లొంగిపోయి జనజీవన ప్రవంతిలో కలిసి తన స్వగ్రామమైన హరిపిరాల గ్రామానికి వచ్చిన సందర్భంగా జెడ్పిటిసి మంగళపెల్లి శ్రీనివాస్ గ్రామస్తులతో కలిసి ఆమె ఇంటికి వెల్లి మాట మాంతి ముచ్చటించారు. వారి ఆరోగ్య క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమెను శాలువాతో సత్కరించారు.

# రేషన్ సమస్యలపై తాహశిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేత



**వేములపల్లి (నేటి ఫోకస్ న్యూస్) ఏప్రిల్ 3 :** పేదలకు చౌక ధరల దుకాణం ద్వారా అందిస్తున్న బియ్యం పంపిణీ ఇష్టానుసారంగా మారిందని గంట కృష్ణయ్య యాదవ్ అన్నారు. బుధవారం లక్ష్మీదేవి గూడెం గ్రామం రేషన్ డీలర్ ఓ.టి.పి వచ్చిన తర్వాత బియ్యం ఇయ్యలేదని వేములపల్లి తహసిల్దార్ కార్యాలయం ఇన్వార్డులోని అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మా అమ్మ గంట మాణిక్యమ్మ గత నెలలో రేషన్ బియ్యం కోసం వెళ్లగా నా మొబైల్ నెంబర్ కు ఓ.టి.పి వచ్చింది. ఈ ఓ.టి.పి ని సదరు రేషన్ డీలర్ కు చెప్పడం జరిగింది. ఓ.టి.పి తెలుసుకున్న డీలర్ బియ్యం ఇయ్యకుండానే బియ్యం ఇచ్చినట్లు చెబుతున్నారని ఆరోపించారు. ఇదేంటని ప్రశ్నించగా నోటికి వచ్చినట్లు బూతులు మాట్లాడుతున్నారని తెలిపారు. గ్రామంలో రేషన్ షాప్ డీలర్ ఇష్టాను సారంగా సమయపాలన పాటించకుండా దుకాణం తెరవడంతో చాలామంది లబ్ధిదారులు బియ్యం పొందలేకపోతున్నారని తెలిపారు. స్థానిక రేషన్ దుకాణంలో బియ్యం తీసుకుందామనుకుంటే ఎప్పుడు తెరిచి ఉంటాదో ఎప్పుడు మూసి ఉంటాదో తెలియక ఇబ్బందులు పడుతున్నామన్నారు. గ్రామంలో ప్రతినెల ఎవరు బియ్యం పంపిణీ చేస్తున్నారని అడిగిన తెలుస్తుంది. డీలర్ ఒకరు ఉండగా, డీలర్ తో సంబంధం లేని వ్యక్తులు బియ్యం సరఫరా చేస్తున్నారని తెలిపారు. అధికారికంగా సంతకాలన్నీ డైలార్వి ఉండగా, పంపిణీ మాత్రం వేరే వ్యక్తి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రెగ్యులర్ డీలర్ ను నియమించాలని కోరారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్‌గా నమోదు కార్యక్రమం






**మహబూబాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)ఏప్రిల్ 03:** జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ఆదేశాల మేరకు బుధవారం డోర్నకల్ మండలం, కేజీబీవీ హైస్కూల్లో ఓటర్ నమోదు, ఓటరు ప్రాముఖ్యత, స్వీప్ యాక్టివిటీస్ కార్యక్రమాలు నిర్వహించారు, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్ గా నమోదు చేసుకొని పక్కాగా ఓటు వేయాలని, భారత పౌరులుగా అది తమ బాధ్యత అని, ఇంట్లోని వారందరూ పక్కాగా ఓటు వేసే విధంగా చైతన్యవంతంగా ఉండాలని, జిల్లా స్వీప్ నోడల్ ఆఫీసర్ జినుగు మరియన్న అన్నారు. ర్యాలీ, మానవహారం నిర్వహించారు అనంతరం పిల్లలకు ఓటు హక్కు నమోదు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శారద, ప్రిన్సిపల్ భాను, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన జవాన్ యాదయ్య కుటుంబీకులు

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భారత్ ఏప్రిల్ 3 :** అచ్చంపేట నియోజకవర్గం కొండారెడ్డిపల్లికి చెందిన జవాన్ యాదయ్య గతంలో దుండగుల కాల్పుల్లో మరణించడంతో ఈ విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తిరుమల రేవంత్ రెడ్డి గుర్తించి జవాన్ యాదయ్య భార్య సుమతమ్మకు ప్రభుత్వ ఉద్యోగంతో పాటు 5 ఎకరాల భూమిని కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో జవాన్ యాదయ్య సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు



# కోదండ రామస్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, చిలుకనగర్: చిలకనగర్ డివిజన్ కళ్యాణపురి శ్రీ సీతారామ కాలనీలో శ్రీ కోదండ రామస్వామి సీతా లక్ష్మణ హనుమత్ విశ్వక్షేణుడు విగ్రహ ధ్వజ శిఖర కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పల్లె నర్సింగ్ రావు, పల్లె రాజ్ కుమార్, గుడి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇన్చార్జిగా నియమితులైన మైనపల్లి హనుమంత్ రావుకు శుభాకాంక్షలు తెలిపిన శ్రీ గణేష్

## కంటోన్మెంట్ అసెంబ్లీ, మల్కాజ్ గిరి పార్లమెంటు గెలుపు పక్కా: శ్రీ గణేష్



ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్: మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇన్ చార్జీగా నియమితులైన మైనంపల్లి హనుమంత్ రావు ను తన నివాసంలో మర్యాదపూర్వంగా కలిసి, షాలువతో సత్కరించి పుష్పగుచం అందించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ... మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని, అత్యధిక మెజారిటీతో గెలవబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొత్త సంజీవ రెడ్డి, బద్దం బలవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య పోరాటం చిరస్మరణీయం





కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు

## దొడ్డి కొమరయ్య విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి, కురుమ సంఘం ప్రతినిధులు

ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్ ఓల్డ్ బోయిన్ పల్లి: భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన, తెలంగాణ రైతు సంఘం సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మల్కాజ్ గిరి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి దండుగుల యాదగిరి అన్నారు. ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని శ్రీ బీరప్ప కురుమ సంఘం అధ్యక్షులు దుబాయ్ మల్లేష్ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి దండుగుల యాదగిరి హాజరై దొడ్డి కొమరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం నిజం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని ఆయన చేసిన పోరాటాన్ని మరోసారి గుర్తు చేశారు. శ్రీ బీరప్ప కురుమ సంఘం అధ్యక్షులు దుబాయ్ మల్లేష్ మాట్లాడుతూ... నిజం నిరవకుశ పాలనకు ఎదురు తిరిగి పేద ప్రజల కోసం దొడ్డి కొమరయ్య ఆయన పోరాటం చిరస్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం ఉపాధ్యక్షులు లింగం, రాజయ్య, సంఘం నాయకులు ఐలేష్, సంపత్, తిరుపతి, వివిధ పార్టీల నాయకులు సయ్యద్ ఇజాజ్ భాయ్, మేకల హరినాథ్, బుర్రి యాదగిరి, ఎమ్మార్పీఎస్ నాయకులు మంద మధుకర్, వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు తదితరులు అధిక సంఖ్యలు పాల్గొన్నారు.



# దశధిన కర్మకు హాజరైన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు





(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,ముదిగొండ ఏప్రిల్ 03: ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం గ్రామంలో గ్రామ నాయకులు కనకం ముత్తయ్య తండ్రి కనకం నాగయ్య ఇటీవలే అకాల మరణం పొందగా వారి దశధిన కర్మకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మేకల రమేష్,గుండ్ల రత్నబాబు,మాగి ముఖేష్,పల్లేపొంగు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో డిఎంహెచ్వో కార్యాలయంలో హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు



మహబూబాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)ఏప్రిల్ 03:

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం, జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి కళావతి బాయి, తీవ్రమైన ఎండల నేపాధ్యంలో జిల్లాలో హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు జరిగిందని ప్రత్యేకంగా 24 గంటల పాటు పనిచేసేలా హెల్ప్ సెంటర్ ఏర్పాటు చేశారన్నారు..ఎవరైనా వడదెబ్బకు గురి అయిన ఎండకు అపస్మారక స్థితి చేరుకున్న సమాచారాన్ని జిల్లా కేంద్రంలోని 9676621992 నెంబర్ కు తెలియజేస్తే తక్షణమే అందుబాటులో ఉన్న అంబులెన్స్ తో పాటు చికిత్సలు అందిస్తామని జిల్లా వైద్యాధి కారిని నేడు ఒక ప్రకటనలో తెలిపారు...

# 80వేల పుస్తకాలు చదివిన కేసీఆర్‌కి అధికారం పోయాక మతిభ్రమించినట్టుంది



◆ మంత్రి జూపల్లి కృష్ణారావు

నాగర్ కర్నూల్ ప్రతినిధి జయశంకర్, (నేటి ఫోకస్‌న్యూస్)–ఏప్రిల్ 2:

బుధవారం నాగర్ కర్నూల్ నియోజకవర్గం లో పార్లమెంటరీ సన్నాహక సమావేశంలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేసీఆర్ పై హాట్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కేవలం మూడు నెలలు మాత్రమే అయిందని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందుకే వానకాలం అయిపోయింది అది మీ పుణ్యమే కాదా అని జూపల్లి అన్నారు.

**కృష్ణానది జలాలని కాపాడుకోలేకపోయారు...**

కృష్ణానది జలాలపై హక్కు సాధించకపోగా రాయలసీమ తరలించుకొని పోతుంటే ఏం చేయలేక పోయారని ఆవేదన వ్యక్తం చేశారు మేడిగడ్డ బ్యారేజ్ మీరు చేసిన నిర్వాకం వల్ల కుంగిపోవడంతో నీరుని నిలుపుకోలేకపోయామని అన్నారు. మహాత్మా గాంధీ ఎత్తిపోతల పథకం సంబంధించి కూడా 2021–22వ సంవత్సరంలో కృష్ణా నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నప్పటికీ అప్పటికి రైతులకు పంటలకు నీళ్లు వదలలేదు ఈ కేసీఆర్ ప్రభుత్వం, ఉరి వేస్తే ఉరి అన్న ఈ కెసిఆర్ రైతుల దగ్గరికి వెళ్లి గిట్టుబాటు ధర అడగడం హాస్యాస్పదం అన్నారు ,కెసిఆర్ ఈ రాష్ట్రాన్ని పదేళ్లు పాలించి ఏరోజు ప్రగతి భవన్ దాటి బయటికి రాలే, ప్రజల్ని పట్టించుకోలే,కానీ ఇప్పుడు అధికారం



కోల్పోవడంతో కాంగ్రెస్ పార్టీపై బురద జల్లడానికి మాత్రమే ఇప్పుడు రైతుల దగ్గరకు వస్తున్నారు, గడచిన పది సంవత్సరాల కాలంలో రైతులకు వరదల కారణంగా, కరువు కాటకాల కారణంగా ఒక్క రోజైనా మీరు రైతులకు ఒక్క రూపాయి అయినా ఇచ్చినట్లయితే నేను ఎలాంటి శిక్షకైనా నడి బజార్లో అనుభవించడానికి సిద్ధంగా ఉన్నాను ,కేవలం 2023లో మాత్రమే మీరు ఎలక్షన్స్ కోసం మాత్రమే ఒక పర్యాయం ఇచ్చారు... 10 సంవత్సరాలు ఇయ్యని మీరు 2023 ఇవ్వడానికి కారణం కేవలం జనాల ఓట్ల కోసం మాత్రమేనని రైతులపై మీకు ఎలాంటి ప్రేమ లేదని ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కూచుకుల రాజేష్ రెడ్డి కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నేతలు సంపత్ కుమార్ జగదీశ్వరరావు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన హుండి లెక్కింపు

◆ రూ.25 లక్షల 47 వేల 960 హుండీ ఆదాయం

◆ హాజరైన చైర్మన్, ఈవో, ప్రజా ప్రతినిధులు

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)–చారగొండ వెంకటేష్ ఏప్రిల్ 3:

శ్రీశైలం ఉత్తర ముకుద్వారంగా పిలవబడుతున్న శ్రీ ఉమామహేశ్వర స్వామి హుండీ లెక్కింపు బుధవారం ఆలయ కమిటీ చైర్మన్ కందూరి సుధాకర్, ఈవో శ్రీనివాసరావు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో నిర్వహించడం జరిగింది. బుధవారం ఉదయం నుండి సాయంత్రం 7 గంటల వరకు ఉమ్మ మహేశ్వర స్వామి హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఆలయ ప్రాంగణంలోని సిసి కెమెరాల నడుమ హుండీ లెక్కింపు చేపట్టారు. గత సంవత్సరం 18 – 03 – 2023 నుండి 03 – 04 – 2024 వరకు ఉండి ఆదాయం రూ. 25 లక్షల 47 వేల 960 వచ్చినట్లు చైర్మన్ కందూరి సుధాకర్, ఈవో శ్రీనివాసరావు తెలిపారు.

ఉమామహేశ్వర స్వామి ఆలయ ఉండి లెక్కింపు కార్యక్రమంలో అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గంగాపురం రాజేందర్, మండల పార్టీ అధ్యక్షుడు దొడ్ల నరసయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ము బుచ్చి రాములు, బిసి సెల్ అధ్యక్షుడు కార్యదర్శి నామప్రసాద్, అంగిరేకుల నాగేష్. బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నామ ప్రసాదు, ఎస్బిఐ బ్యాంక్ అధికారులు సందీప్ కుమార్ రెడ్డి, శంకర్, పోలీస్ సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని మాదిగలకు రెండు పార్లమెంట్ సీట్లు కేటాయించాలి

◆ ఉద్యమకారుడైన పిడమర్తి రవికి కంటోన్మెంట్ అసెంబ్లీ టికెట్ ఇవ్వాలి

◆ లేనిపక్షంలో మాదిగలను చైతన్యం చేసి మా వాటా కోసం పోరాడుతాం

◆ తెలంగాణ దండోరా మాలలకు మల్లు రవికి వ్యతిరేకం కాదు

◆ మాదిగలకు వాటా అడుగుతున్నాం

◆ తెలంగాణ దండోరా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మీసాల రామన్న మాదిగ

ఫోకస్ న్యూస్, వనపర్తి:

కాంగ్రెస్ పార్టీ మాదిగలను విస్మరిస్తుందని, మాదిగలందరు చైతన్య కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, తెలంగాణ దండోరా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మీసాల రామన్న మాదిగ అన్నారు. ఈ సందర్భంగా మీసాల రామన్న మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి పునరాలోచన చేసి, రెండు పార్లమెంటు స్థానాలను మాదిగలకు కేటాయించి, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం అసెంబ్లీ టికెట్ తెలంగాణ ఉద్యమకారుడు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవికి కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. తెలంగాణలో 17 పార్లమెంటు స్థానాలు ఉంటే, అందులో 3 ఎస్సీ రిజర్వుడు స్థానాలు. జనాభా ధమాషా ప్రకారం మాదిగలకు 2 పార్లమెంటు స్థానాలు రావాలి, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు ఒక్క పార్లమెంటు సీటు కూడా కేటాయించలేదు. నాగర్ కర్నూల్, పెద్దపల్లి, వరంగల్ పార్లమెంటులో ఉండే మాదిగలను చైతన్యం చేస్తూ, రెండు పార్లమెంట్ స్థానాలు సాధించేవరకు ఉద్యమాలు చేస్తామని తెలిపారు. తెలంగాణ దండోరా మాలలకు వ్యతిరేకం కాదని, మల్లు రవికి వ్యతిరేకం కాదని జనాభా దమాషా ప్రకారం మాదిగలకు రావాల్సిన వాటా అడుగుతున్నామని ఆయన



అన్నారు. మాలలు కూడా మాదిగలకు మద్దతుగా ఉన్నారని తెలిపారు. త్వరలో అన్ని మాదిగ సంఘాల నాయకులతో కలిసి భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్మూరి రాములు మాదిగ, రాష్ట్ర కార్యదర్శి మంతటి గోపి మాదిగ, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బొల్లి విష్ణు మాదిగ, కొల్లాపూర్ తాలూకా అధ్యక్షుడు రాజగోపాల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఎండకు కాలిబూడిదైన ద్విచక్ర వాహనం

◆ ప్రాణాల నుండి బయటపడ్డ ఇద్దరు యువకులు

◆ నల్లమల్ల ఘాటులో బైక్ ఫైర్

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్) –చారకొండ వెంకటేష్ ఏప్రిల్ 3:

ఎండల తీవ్రత రోజురోజుకు అధిక కావడం పట్ల పలు సంఘటనలు అక్కడక్కడ చోటు చేసుకుంటున్నాయి. బుధవారం నల్లమల్ల ఘాటులో ద్విచక్ర వాహనం ఎండ తీవ్రతకు కాళీ బూడిదైన సంఘటన చోటుచేసుకుంది. అచ్చంపేట మండలం నడింపల్లి గ్రామానికి చెందిన రాజు పల్సర్ 150 బైక్ పై మద్దిమడుగు అంజనేయ స్వామిని దర్శించుకునేందుకు బుధవారం మధ్యాహ్నం సమీపంలో వెళుతుండగా మన్ననూరు గ్రామానికి 5 కిలోమీటర్లు దూరంలోని ప్రధాన ఘాటు ఎక్కుతున్న సందర్భంలో ఒక్కసారి బైక్ ట్యాంకులో నుండి పొగలు వస్తున్న విషయాన్ని గమనించి ఆ ఇద్దరు యువకులు చాకచక్యంగా బైకును కింద పడవేసి తమ ప్రాణాల ను రక్షించుకున్నమని వారు తెలిపా రు. దిక్కుతోచని పరిస్థితిలో ఏం చేయాలో తెలియక ఫైర్ అవుతున్న బైకును కింద పడి వేసి దూరంగా వెళ్లిపోయామని ఆ ఇద్దరు యువకులు తెలిపారు.

